క్లుప్తంగా

విశ్రాంత అధ్యాపకుడి భార్య ఆకస్మిక మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే, తుడా చైర్మన్



విశ్రాంత అధ్యాపకుడు రాజారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, తుడా చైర్మన్

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని దిగవూరు పంచాయతీ మట్టులవారిపల్లెకు చెందిన విశ్రాంత అధ్యాపకుడు రాజారెడ్డి భార్య డి.జగదాంబ సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈమె ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి స్వయాన మేనత్త. జగదాంబ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, కేశవరెడ్డి నివాళులర్పించారు. మంచి మనస్సుతో అందరికి ఆదర్శంగా ఉండే జగదాంబ మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు.

ఘనంగా మోహన్‌బాబుకు జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న మంచు మోహన్‌బాబు

తిరుపతి మంగళం: సినీ నటుడు, శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత మంచు మోహన్‌బాబు జన్మదిన వేడుకలను మంచు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర రవాణా శాఖ సభ్యుడు ఎం.సునీల్‌చక్రవర్తి ఘనంగా నిర్వహించారు. మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద మంగళవారం భారీ కేక్‌ను ఏర్పాటు చేసి మోహన్‌బాబుతో కట్ చేయించారు. అనంతరం దుశ్శాలువా కప్పి సత్కరించారు. యువసేన నాయకులు సెల్వకుమార్, రమణ, మురళి, కృష్ణ, అభిమానులు పాల్గొన్నారు.

రేపు నాగలి కూడా ఆయుధమే పుస్తక పరిచయ సభ

తిరుపతి కల్చరల్: కొమ్మవరపు విల్సన్ రావు రచించిన కవితా సంపుటి నాగలి కూడా ఆయుధమే పుస్తకం పరిచయ సభ గురువారం సాయంత్రం 4.30 గంటలకు యూత్ హాస్టల్లో నిర్వహిస్తున్నట్లు ఈతరం కవితా వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్వేత డైరెక్టర్ భూమన్, విశిష్టత అతిథిగా శ్రీపద్మావతి మహిళావర్సిటీ తెలుగుశాఖాధిపతి డాక్టర్ వై.సుభాషిణి హాజరవుతారని, అలాగే ఈ సందర్భంగా ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ.వెంకటేశ్వర్లు హాజరై పుస్తక సమీక్ష చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ వేత్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తిరుచ్చిపై సీతారాముల విహారం



తిరుచ్చిపై విహరిస్తున్న శ్రీసీతారాములు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వెలసిన శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివారు మంగళవారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై విహరించారు. స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా ఆలయంలో అర్చకులు విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి, శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం సర్వాలంకార భూషితులైన దేవేరులకు ఆలయ ఆవరణలో ఊంజల్ సేవను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై కొలువుదీర్చి తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ పక్షాన ప్రజలు

భాకరాపేట: రాష్ట్ర ప్రజలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం చిన్న గొట్టిగల్లు, భాకరాపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడం ఖాయం అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి మాట నిలుపుకున్న సీఎం జగనన్నను ప్రజలు తిరిగి ఆశీర్వదించడం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో జగనన్న పాలన సువర్ణాక్షరాలతో లిఖించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ ఖదీర్‌అహ్మద్, సర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకుందాం..

- ఓటు శాతాన్ని పెంచడానికి అవగాహన
- యువ ఓటర్లు సహకరించాలని పిలుపు



యువ ఓటర్లు

తిరుపతి అర్బన్: మే 13వ తేదీన 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఈ నెల 16వ తేదీన ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు(ఈ నెల 16వ తేదీ వరకు) జిల్లాలో 17,94,733 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వారంతా ఓట్లు వేయడానికి వీలుగా 2136 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సజావుగా ఎన్నికలు చేపట్టడానికి 13,243 మంది సిబ్బందిని నియమించారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.లక్ష్మీశ నేతృత్వంలో జోరుగా ఏర్పాట్లు చేపడుతున్నారు. యువ ఓటర్లు 36,162 మంది నమోదు అయ్యారు. అంతా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి పోలింగ్ రోజు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. యువ ఓటర్లు అందరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

కచ్చితంగా వినియోగించుకుంటాం



మా ఓటు హక్కును వందశాతం వినియోగించుకుంటాం. తొలిసారిగా ఓటు వచ్చింది. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో ఓటు శాతం తగ్గిపోతుంది. యువత ఓటును వినియోగించుకోవడమే కాకుండా పరిసర ప్రాంతాల్లోని వారికి ఓటు విలువను తెలియజేయాలి. ఓటు ఉన్నవారంతా తమ ఓటును వేయాలి. మంచి నాయకుడిని ఎంపిక చేసుకుంటేనే పేదలకు మంచి పథకాలు అందుతాయి. దీంతో బడుగుబలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని నా అభిప్రాయం.

–ఎస్. భూమిక,
డిగ్రీ విద్యార్థిని, తిరుపతి

ఒక్క గంట సమయం కేటాయించాలి



ఓటు వేయడానికి ఎన్నికల ఒక్క రోజు మే 13వ తేదీన గంట సమయం కేటాయిస్తే సరిపోతుంది. మన ఓటును మనం సద్వినియోగం చేసుకుంటే అందులో ఎంతో సంతృప్తి ఉంటుంది. ఐదేళ్లకు ఒక్కసారి వచ్చే ఓటును తప్పకుండా అంతా వినియోగించుకోవాలని అభిప్రాయపడుతున్నాను. ప్రధానంగా యువత ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి లీడర్‌ను ఎంపిక చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీంతో రాష్ట్రంలో పేదలకు ఉపయోగపడే విలువైన సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తే అన్ని కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను.

– బి.మోహన్‌నాయక్, డిగ్రీ విద్యార్థి, తిరుపతి

● ముసుగు సరిగ్గా వేయండి సారూ..







ప్రజాదరణలో పేరుమోసిన నేతలలో ఒకరు వైఎస్‌ఆర్, మరొకరు ఎన్టీఆర్. ఎన్నికల వేళ విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అయితే వైఎస్‌ఆర్ విగ్రహానికి పేరు కూడా కనిపించకుండా ముసుగు వేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాత్రం పేరు కనిపించేలా అరకొరగా ముసుగు వేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



పరీక్షల సందడి

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. పరి పరీక్షల రెండో రోజున కేటీ రోడ్డు ఓరియంటల్ స్కూల్ కేంద్రం నుంచి పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులు. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

అభివృద్ధిని ఆకాంక్షించేది వైఎస్‌ఆర్ సీపీ



దామలచెరువు గడపగడపకు మహాపాదయాత్రలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ వైఎస్‌ఆర్ సీపీ మాత్రమేనని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ కొత్తపచ్చిపాలపల్లి, జింకలమిట్ట, ఎస్టీ కాలనీ, మల్లప్పగారిపల్లి, పచ్చిపాలపల్లి, పచ్చిపాలపల్లి దళితవాడ గ్రామాల్లో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే తనయుడు తమ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ప్రతీ గడపలో ఆత్మీయంగా పలకరిస్తూ తమ అభిమానాన్ని పంచారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వాలు అనేక వాగ్దానాలు చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. కేవలం అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన మహనీయుడు మన జగనన్న అని కొనియాడారు. అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పాకాల మండలాన్ని తుడా పరిధిలోకి తీసుకొచ్చిన ఘనత మన ఎమ్మెల్యేకి దక్కుతుందని పేర్కొన్నారు. తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కూడా పంచాయతీల అభివృద్ధికి కృషి చేశారని, నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేసిన వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని ప్రజలందరూ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు. ఎంపీపీ లోకనాథం, నంగా నరేష్‌రెడ్డి, రఘుపతి, హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

అంజయ్యని కలిసిన అభినయ్‌రెడ్డి



అంజయ్యకు పుస్తకాన్ని బహూకరిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు అంజయ్యను ఆయన కార్యాలయంలో మంగళవారం వైఎస్‌ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలపై కాసేపు చర్చించారు. తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని గమనించాలని, మరింత అభివృద్ధి చేయడానికి తనను ఆశీర్వదించి గెలుపునకు సహకరించాలని కోరారు.

గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండాగారాలు



వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తిని సత్కరిస్తున్న అతిథులు, సిబ్బంది

తిరుపతి సిటీ: పౌర గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండాగారాలని జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఎస్వీయూ సెనేట్ హాల్‌లో భారత ప్రభుత్వ మంత్రిత్వశాఖ, జాతీయ గ్రంథాలయ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రంథాలయ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన 43వ సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆధునిక సాధనాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ప్రభుత్వం లైబ్రరీలను అప్‌గ్రేడ్ చేసి పౌరులకు అందుబాటులో ఉంచిందన్నారు. అనంతరం గ్రంథాలయాల డైరెక్టర్ జనరల్, అదనపు మిషన్ డైరెక్టర్ బీవీ శర్మ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ మిషన్–2014లో జాతీయ నాలెడ్జ్ కమిషన్ సిఫారసు మేరకు మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారన్నారు. నేషనల్ లైబ్రరీ మిషన్ ద్వారా మోడల్ లైబ్రరీలు, పబ్లిక్ లైబ్రరీలు ఆత్యాధునిక సదుపాయాలతో పాఠకుల కోసం ఏర్పాటు చేశారన్నారు. అనంతరం వీసీని అతిథులు, నిర్వాహకులు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఓ.మహ్మద్ హుస్సేన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ దీపంజన్ చటర్జీ, లైబ్రేరియన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి 60 మంది గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇదో బ్రాండెడ్ పిట్టు



– కొత్త ఒరవడి సృష్టిస్తున్న బీటెక్ విద్యార్థి

బెల్లం, బియ్యపు పిండితో తయారు చేసే పిట్టు వంటకం గురించి తెలియని వారుండరు. బలం కోసం బాలికలకు ఈ పిట్టు తయారు చేసి పెట్టడం ప్రతి ఇంటిలోనూ సర్వసాధారణం. అయితే ఓ ఇంజినీరింగ్ చదివిన విద్యార్థి పిట్టు తయారు చేసి అమ్ముతూ స్వశక్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కర్ణాటకకు చెందిన దేవా చెన్నైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. కొన్నాళ్లపాటు చదువుకు తగ్గ పనిచేశాడు. అయితే స్వశక్తితో ఎదగాలనే ఆకాంక్షతో ఆధ్యాత్మిక నగరం తిరుపతికి చేరుకున్నాడు. బియ్యపు పిండితో కాకుండా వివిధ రకాల సిరిధాన్యాల పిండితో ఆరోగ్యకరమైన పిట్టు తయారు చేసి, అమ్మాలని నిర్ణయించుకున్నాడు. చెన్నైలోని మిత్రులు పంపించే ఆరోగ్యకరమైన సిరిధాన్యాల పిండితో పిట్టు తయారు చేసి సంచార వాహనంలో అమ్ముతూ తిరుపతిలో ఓ బ్రాండ్ ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. అద్భుత రుచికరమైన ఈ పిట్టు వంటకం అందరినీ ఆకర్షిస్తోంది. షుగర్, బీపీ వంటి వ్యాధిగ్రస్తులు తిన్నప్పటికీ మంచి ఆరోగ్యం పొందేలా దోహదపడుతోందని పేరు తెచ్చుకుంది. కొత్త ఒరవడి సృష్టిస్తున్న దేవా ఆలోచన అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



లక్ష్మీప్రసన్నకు గోల్డ్ మెడల్



ముఖేష్ రిషి దంపతుల నుంచి బంగారు పతకం అందుకుంటున్న ఇరుగు లక్ష్మీప్రసన్న

చంద్రగిరి: డి ఫార్మాలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఇరుగు లక్ష్మీప్రసన్న బంగారు పతకం అందుకుంది. మోహన్‌బాబు యూనివర్సిటీ శ్రీవిద్యానికేతన్‌లో లక్ష్మీప్రసన్న డి–ఫార్మా పూర్తి చేసింది. ఆమెకు నందమూరి బసవ తారకం స్మారక బంగారు పతకాన్ని మంగళవారం ప్రదానం చేశారు. ఎంబీయూలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఆమె ప్రముఖ సినీనటుడు ముఖేష్ రిషి చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది.

నిర్భయంగా ఓటు వేయండి



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చంద్రగిరి(తిరుచానూరు): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దామినేడులో కేంద్ర సాయుధ బలగాలతో కలసి తిరుచానూరు సీఐ బి.శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయడానికి కేంద్ర సాయుధ బలగాలతో కలసి పోలీసు కవాతు నిర్వహించారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ జగన్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో దామినేడు గ్రామం నుండి ప్రారంభించి ఇందిరమ్మ గృహాలు మొత్తం తిరిగారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఓటర్లను చైతన్యవంతులు చేసి, ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లందరూ ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

● ఎండలు మండుతున్నాయ్...







పగటి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోవడానికి గొడుగులు, స్కార్ఫ్‌లు, చలువ అద్దాలు టోపీలు, చున్నీలు ధరించి వేసవి నుంచి కాస్త ఉపశమనం పొందుతున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్లుప్తంగా

ఘనంగా మోహన్‌బాబు జన్మదిన వేడుకలు



మోహన్‌బాబును సత్కరిస్తున్న సునీల్ చక్రవర్తి

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) ఛాన్సలర్, సినీ నటుడు డాక్టర్ మంచు మోహన్‌బాబు వేడుకలు ఎంబీయూలో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంచు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ కేక్ కట్ చేయడంతోపాటు మోహన్‌బాబును సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన 500 మంది విద్యార్థులు పెద్ద ఎత్తున రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీఈఓ మంచు విష్ణు విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

మద్యపాన నివారణపై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న కళాశాల విద్యార్థినులు

రామచంద్రాపురం: మండలంలోని కుప్పంబాదూరు గ్రామంలో మంగళవారం వరల్డ్ సోషల్ వర్క్‌డేను పురస్కరించుకుని శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు మద్యపాన నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు పౌష్టికాహారం, గృహహింస, ఎయిడ్స్ తదితరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ మాట్లాడుతూ మద్యపానం వలన ఆరోగ్యానికి పెనుముప్పు వాటిల్లుతుందన్నారు. అతిగా మద్యపానం చేయడంతో కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భద్రమణి, ఉమారాణి, విద్యుల్లత, జయశ్రీ, పద్మజ, కోకిల, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరుచ్చిపై సీతారాముల విహారం




తిరుచ్చిపై విహరిస్తున్న శ్రీసీతారాములు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వెలసిన శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివారు మంగళవారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై విహరించారు. స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా ఆలయంలో అర్చకులు విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి, శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం సర్వాలంకార భూషితులైన దేవేరులకు ఆలయ ఆవరణలో ఊంజల్ సేవను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై కొలువుదీర్చి తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు నాగలి కూడా ఆయుధమే పుస్తక పరిచయ సభ

తిరుపతి కల్చరల్: కొమ్మవరపు విల్సన్ రావు రచించిన కవితా సంపుటి నాగలి కూడా ఆయుధమే పుస్తకం పరిచయ సభ గురువారం సాయంత్రం 4.30 గంటలకు యూత్‌హాస్టల్లో నిర్వహిస్తున్నట్లు ఈతరం కవితా వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్వేత డైరెక్టర్ భూమన్, విశిష్టత అతిథిగా శ్రీపద్మావతి మహిళావర్సిటీ తెలుగుశాఖాధిపతి డాక్టర్ వై.సుభాషిణి హాజరవుతారని, అలాగే ఈ సందర్భంగా ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ.వెంకటేశ్వర్లు హాజరై పుస్తక సమీక్ష చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ వేత్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంజయ్యని కలిసిన అభినయ్‌రెడ్డి



అంజయ్యకు పుస్తకాన్ని బహూకరిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు అంజయ్యను ఆయన కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికలపై కాసేపు చర్చించారు. తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని గమనించాలని, మరింత అభివృద్ధి చేయడానికి తనను ఆశీర్వదించి గెలుపునకు సహకరించాలని కోరారు.

అభివృద్ధిని ఆకాంక్షించేది వైఎస్ఆర్ సీపీ



గడపగడపకు మహాపాదయాత్రలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- ఎమ్మెల్యే చొరవతో తుడా పరిధిలోకి పాకాల మండలం
- కోట్ల రూపాయలతో పరుగులు తీసిన అభివృద్ధి

పాకాల: ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ వైఎస్ఆర్ సీపీ మాత్రమేనని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ కొత్తపచ్చిపాలపల్లి, జింకలమిట్ట, ఎస్టీ కాలనీ, మల్లప్పగారిపల్లి, పచ్చిపాలపల్లి, పచ్చిపాలపల్లి దళితవాడ గ్రామాల్లో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే తనయుడు తమ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ప్రతీ గడపలో ఆత్మీయంగా పలకరిస్తూ తమ అభిమానాన్ని పంచారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వాలు అనేక వాగ్దానాలు చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. కేవలం అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన మహనీయుడు మన జగనన్న అని కొనియాడారు. అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పాకాల మండలాన్ని తుడా పరిధిలోకి తీసుకొచ్చిన ఘనత మన ఎమ్మెల్యేకి దక్కుతుందని పేర్కొన్నారు. ప్రతీ పంచాయతీ కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించారని, ఏ గ్రామంలోకి వెళ్లినా అభివృద్ధి కళ్లకు కనిపిస్తోందని పేర్కొన్నారు. తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కూడా పంచాయతీల అభివృద్ధికి కృషి చేశారని, నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేసిన వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అలాగే అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను విడుదల చేశారని పేర్కొన్నారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సేవలో తనదైన శైలిలో ముందు ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని ప్రజలందరూ ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ గౌతమి, నాయకులు మనోహర్ రెడ్డి, రహీం, వినాయక, రాజారాంనాయుడు, గణపతిరెడ్డి, ధనుంజయరెడ్డి, హేమంత్‌రెడ్డి, ఆంజనేయులు, నాగూర్, సురేష్, కళావతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి



గ్రామస్తులు, వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలసి గ్రామాలలో పర్యటిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: జగనన్న ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేసిందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెత్తకుప్పం, ఎన్ఆర్ కమ్మపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే సంక్షేమం మరలా కావాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మండల ఇన్‌చార్జి గణపతి నాయుడు, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సర్పంచి గణపతిరెడ్డి, నెత్తకుప్పం పంచాయతీ కన్వీనర్ సాయి శశికాంత్, వైఎస్ఆర్ సీపీ నాయకులు యశ్వంత్, గోపీ చౌదరీ, మురళి, భాస్కర్, చంద్రబాబు, మోహన్ ఆచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశ్రాంత అధ్యాపకుడి భార్య ఆకస్మిక మృతి



విశ్రాంత అధ్యాపకుడు రాజారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, తుడా చైర్మన్

- నివాళులర్పించిన ఎమ్మెల్యే, తుడా చైర్మన్

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని దిగవూరు పంచాయతీ మట్టులవారిపల్లెకు చెందిన విశ్రాంత అధ్యాపకుడు రాజారెడ్డి భార్య డి.జగదాంబ సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈమె ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి స్వయాన మేనత్త. జగదాంబ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, కేశవరెడ్డి నివాళులర్పించారు. మంచి మనస్సుతో అందరికి ఆదర్శంగా ఉండే జగదాంబ మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు.

● ఎండలు మండుతున్నాయ్...







పగటి ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోవడానికి గొడుగులు, స్కార్ఫ్‌లు, చలువ అద్దాలు టోపీలు, చున్నీలు ధరించి ఉపశమనం పొందుతున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

● ముసుగు సరిగ్గా వేయండి సారూ..







ప్రజాదరణలో పేరుమోసిన నేతలలో ఒకరు వైఎస్ఆర్, మరొకరు ఎన్టీఆర్. ఎన్నికల వేళ విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అయితే వైఎస్ఆర్ విగ్రహానికి పేరు కూడా కనిపించకుండా ముసుగు వేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాత్రం పేరు కనిపించేలా అరకొరగా ముసుగు వేశారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఇదో బ్రాండెడ్ పిట్టు



– కొత్త ఒరవడి సృష్టిస్తున్న బీటెక్ విద్యార్థి

బెల్లం, బియ్యపు పిండితో తయారు చేసే పిట్టు వంటకం గురించి తెలియని వారుండరు. బలం కోసం బాలికలకు ఈ పిట్టు తయారు చేసి పెట్టడం ప్రతి ఇంటిలోనూ సర్వసాధారణం. అయితే ఓ ఇంజినీరింగ్ చదివిన విద్యార్థి పిట్టు తయారు చేసి అమ్ముతూ స్వశక్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కర్ణాటకకు చెందిన దేవా చెన్నైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. కొన్నాళ్లపాటు చదువుకు తగ్గ పనిచేశాడు. అయితే స్వశక్తితో ఎదగాలనే ఆకాంక్షతో ఆధ్యాత్మిక నగరం తిరుపతికి చేరుకున్నాడు. బియ్యపు పిండితో కాకుండా సిరిధాన్యాలతో ఆరోగ్యకరమైన పిట్టు తయారు చేసి, అమ్మాలని నిర్ణయించుకున్నాడు. చెన్నైలోని మిత్రులు పంపించే ఆరోగ్యకరమైన సిరిధాన్యాల పిండితో పిట్టు తయారు చేస్తున్నాడు. ఓ సంచార వాహనంలో సిరిధాన్యాల పిట్టు అమ్ముతూ తిరుపతిలో ఓ బ్రాండ్ ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. అద్భుత రుచికరమైన ఈ పిట్టు వంటకం అందరినీ ఆకర్షిస్తోంది. షుగర్, బీపీ వంటి వ్యాధిగ్రస్తులు సైతం స్వీకరించి ఆరోగ్యం పొందేలా దోహదపడుతోందని పేరు తెచ్చుకుంది. కొత్త ఒరవడి సృష్టిస్తున్న దేవా ఆలోచన అందరికీ ఆదర్శంగా మారింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



లక్ష్మీప్రసన్నకు గోల్డ్ మెడల్



ముఖేష్ రిషి దంపతుల నుంచి గోల్డ్‌మెడల్ అందుకుంటున్న ఇరుగు లక్ష్మీప్రసన్న

చంద్రగిరి: డి ఫార్మాలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఇరుగు లక్ష్మీప్రసన్న బంగారు పతకం అందుకుంది. మోహన్‌బాబు యూనివర్సిటీ శ్రీవిద్యానికేతన్‌లో లక్ష్మీప్రసన్న డి–ఫార్మా పూర్తి చేసింది. ఆమెకు నందమూరి బసవ తారకం స్మారక బంగారు పతకాన్ని మంగళవారం ప్రదానం చేశారు. ఎంబీయూలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఆమె ప్రముఖ సినీనటుడు ముఖేష్ రిషి చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది.

నిర్భయంగా ఓటు వేయండి



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చంద్రగిరి(తిరుచానూరు): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దామినేడులో కేంద్ర సాయుధ బలగాలతో కలసి తిరుచానూరు సీఐ బి.శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయడానికి కేంద్ర సాయుధ బలగాలతో కలసి పోలీసు కవాతు నిర్వహించారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ జగన్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో దామినేడు గ్రామం నుండి ప్రారంభించి ఇందిరమ్మ గృహాలు మొత్తం తిరిగారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఓటర్లను చైతన్యవంతులు చేసి, ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లందరూ ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్ సీపీ పక్షాన ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటనారాయణరెడ్డి

భాకరాపేట: రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం చిన్న గొట్టిగల్లు, భాకరాపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడం ఖాయం అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి మాట నిలుపుకున్న సీఎం జగనన్నను ప్రజలు తిరిగి ఆశీర్వదించడం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో జగనన్న పాలన సువర్ణాక్షరాలతో లిఖించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ ఖదీర్‌అహ్మద్, సర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.